కొండారెడ్డిపల్లిలో పశు వైద్యశాల ప్రారంభం

- పాల్గొన్న కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే వంశీకృష్ణ

పశువైద్యశాలను ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

వంగూరు, జూన్ 21 : ఈ ప్రాంతంలో రైతులు అధికంగా పాడిపై ఆధారపడి జీవిస్తున్నారని, వారి పశు సంపత్తిని రక్షించడం కోసమే ఇక్కడ నూతన పశు వైద్యశాలను ప్రారంభించామని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. మండలంలోని కొండారెడ్డిపల్లిలో నూతనంగా మంజూరైన పశు వైద్యశాలను ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్ సంతోష్ ప్రారంభించారు. అనంతరం గ్రామాభివృద్ధికి సుమారు రూ.70కోట్లతో చేపట్టనున్న పనుల కోసం వివిధ శాఖల అధికారులతో వారు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిని అన్ని విధాలాభివృద్ధి చేయడంతోపాటు ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధే సీఎం ధ్యేయమని పేర్కొన్నారు. బల్మూర్ మండలంలో రెండు లిఫ్టుల కోసం భూమిపూజ చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కేవీఎన్ రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఆర్డీవో శ్రీనివాస్, జేడీఏ రమేశ్, తాసీల్దార్ కిరణ్మయి, ఎంపీటీసీ రమేశ్‌గౌడ్, జెడ్పీ కోఆప్షన్ హామీద్, నాయకులు పండిత్ రావు, కృష్ణారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, వేమారెడ్డి, లాలూయాదవ్, మల్లేశ్, చందు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించేందుకు కృషి

- ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్

మాట్లాడుతున్న ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్ టౌన్, జూన్ 21 : ప్రతిఒక్కరికీ మెరుగైన వైద్యం అందేవిధంగా కృషి చేద్దామని ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ అన్నారు. శుక్రవారం మండలంలోని గగ్గలపల్లి గ్రామంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ వైద్యుల చేత ఉచిత వైద్య శిబిరాన్ని జేఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు జమ్ముల సతీశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. మానవసేవయే మాధవసేవ అనే ధృక్పథంతో వైద్య శిబిరాన్ని నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. జేఎస్ఆర్ ఫౌండేషన్ ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి గ్రామంలో నిర్వహించాలని, పోలీస్ డిపార్ట్‌మెంట్ నుంచి కూడా పూర్తి సహకారాలను అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగేశ్, జేఎస్ఆర్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ బుచ్చన్న, వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రామకృష్ణ, యశోద హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ శ్రీధర్, వైద్యులు జయసాయి, ప్రతిభ, సంతోషి, ఉమాదేవి తదితరులు ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

నాగర్‌కర్నూల్, జూన్ 21 : గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో వర్షాల వల్ల సీజనల్ రోగాలు వచ్చే ప్రమాదం ఉందని, కానీ జాగ్రత్తగా చూసుకోవాలని వృద్ధులకు సూచనలు ఇచ్చారు. ప్రజలు వైద్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని ఆయన సూచించారు. జేఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు జమ్ముల సతీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్పీని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ఆర్టీసీ కాంప్లెక్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- కల్వకుర్తి ఆర్టీసీ డీఎం సుభాషిణి

కల్వకుర్తి రూరల్, జూన్ 21 : కల్వకుర్తి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోని షాపింగ్ కాంప్లెక్స్‌లో నూతనంగా నిర్మించనున్న ఫస్ట్ ఫ్లోర్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని దుకాణాలను వ్యాపారులు నిర్వహించుకుంటూ ఆర్థికంగా ఎదగాలని కల్వకుర్తి ఆర్టీసీ డీఎం సుభాషిణి కోరారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని టీఎస్ ఆర్టీసీ బస్టాండ్‌లోని షాపింగ్ కాంప్లెక్స్‌లోని దుకాణాల ను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కల్వకుర్తి బస్టాండ్ ఆవరణలోని షాపింగ్ కాంప్లెక్స్‌పైన నూతనంగా ఫస్ట్ ఫ్లోర్‌లో 15 దుకాణాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసి ఈనెల 12 నుంచి ఆన్‌లైన్‌లో డిజిటల్ కీ సిస్టంతో దరఖాస్తులు స్వీకరణ ప్రారంభమైందన్నారు. ఈ ప్రక్రియ ఈనెల 26వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో నిర్ణీత మొత్తం డిపాజిట్‌తో(ఒక షాపునకు రూ.లక్షన్నర, రెండు దుకాణాల షాపునకు రూ.3లక్షలు) దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తుల పరిశీలన అనంతరం దుకాణాలను దక్కించుకున్న వారికి ఆరు నెలల లోపు నిర్మాణం పూర్తి చేసి అందిస్తామన్నారు. ఈ దుకాణాలను దక్కించుకున్నవారికి ఐదు సంవత్సరాలపాటు లీజుకు ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు డిపోలో అధికారును సంప్రదించాలని సూచించారు. ఆమె వెంట ఆర్ఎంఇ కుర్మయ్య, ఉద్యోగి శ్రీనివాస్ పాల్గొన్నారు.

జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు

నిందితులను అరెస్టు చేయాలని ఫిర్యాదు చేస్తున్న నాయకులు

పెద్దకొత్తపల్లి, జూన్ 21: మండలంలోని చిన్న కారుపాములలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆ గ్రామ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసులు తన అనుచరులతో బీజేపీ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలపై దాడులు చేశారు. దీంతో బీఏపీ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైనా నేటికీ అరెస్టు చేయడం లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రావు ఆధ్వర్యంలో జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రాంచందర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిందితులను వెంటనే అరెస్టు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమం లో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు బీమేష్‌రెడ్డి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దొంగల ముఠా అరెస్ట్

వెల్దండ, జూన్ 21 : మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర స్టోన్‌క్రషర్‌లో ఈ నెల 16న మందు గుండు సామగ్రిని ఎత్తుకెళ్లిన నలుగురు నిందితులను పట్టుకొని అరెస్ట్ చేసి శుక్రవారం జైలుకు తరలించినట్లు వెల్దండ ఎస్సై రవి తెలిపారు. క్రషర్ సూపర్ వైజర్ రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమనగల్లు మండలం రాంనుంతల గ్రామానికి చెందిన శేఖర్, కుమార్, ఇదమయ్య, విఠాయిపల్లికి చెందిన నర్సింహను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఉద్యోగ అవకాశం

★NBFC కంపెని నందు పని చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం 15K నుండి 20K వరకు ఇవ్వబడును. సం.ప్ర. 8660148086, 9590125555.
NT-MBNR

CHANGE OF NAME

★I, CHANDRAKALA, R/o. H.No. 5-78, Maruthi Nagar, Dhanwada, Mahabubnagar, TS-509 205. Changed My Name as NARSINGAMMA, W/o. Sathyanarayana.
NT-325913

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

కల్వకుర్తి రూరల్ : ప్రభుత్వ దవాఖానలో ఆసనాలు వేస్తున్న వైద్య సిబ్బంది

తిమ్మాజిపేట : జెడ్పీహెచ్ఎస్‌లో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

కల్వకుర్తి : యోగా చేస్తున్న న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది

సర్వరోగ నివారిణి యోగా

- కలెక్టర్ బదావత్ సంతోష్
- ఘనంగా యోగా దినోత్సవం
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

నాగర్‌కర్నూల్ : యోగాసనాలు వేస్తున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, జూన్ 21 : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయుష్ వారు కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీన యోగా దినోత్సవం జరుపుకుంటామని చెప్పారు. యోగాతో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు, ఆధ్యాత్మిక ప్రయోజనాలు కలుగుతాయని, వీటిపై అవగాహన పెంచుకోవడం కోసం ప్రతిఒక్కరూ ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకోవాలని చెప్పారు. యోగా అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకొని, మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని, ఆందోళనను తగ్గించి వారిని నిరాశ నిస్పృహల నుంచి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రతినిత్యం మన దైనందిన జీవితంలో యోగా చేయడం వల్ల శారీరక, మానసిక రుగ్మతలు దూరమవుతాయని వివరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఆయుష్ వైద్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, జూన్ 21 : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని వెల్దండ ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జాతీయ ఉపాధి హామీ పథ వెథకం ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వమించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి, ఏపీవో ఈశ్వర్‌జీ పాల్గొని కూలీలతో కలిసి యోగా చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, టీఏ, అసిస్టెంట్, కూలీలు ఉన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, జూన్ 21 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎం సత్యనారాయణశెట్టి యోగా వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం వారితో యోగాసనాలు వేయించారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట టౌన్/అచ్చంపేట రూరల్, జూన్ 21: అచ్చంపేట పట్టణంలో యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ ఆవరణలో క్లాస్‌మేట్ క్లబ్, వాసవీ క్లబ్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యోగా గురువు భిక్షమయ్య గురూజీ చిత్రపటానికి పూలమాల వేసి యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం యోగా గురువులు రామస్వామి, సాల్వాచారి, జగదీశ్, అశోక్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లు, సీడీపీవో దమయంతితో కలిసి ధ్యానం చేశారు. పట్టణంలోని జెడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో, శ్రీసరస్వతీ శిశుమందిర్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు యోగాసనాలు వేశారు. అచ్చంపేట మండలంలోని ఆయా గ్రామాల్లో యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగారం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు గోపాల్‌నాయక్, నరేశ్, పంచాయతీ కార్యదర్శి, రవి నాయక్ రంగాపూర్, ఐనోల్ గ్రామాల్లోని పాఠశాలల్లో ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో ప్రభుత్వ అధికారులు, హెచ్ఎంలు ఇందిరమ్మ, లావణ్య, స్వప్న, గౌసియా, ఉదయకుమారి, కృష్ణవేణి, మాధవి, సరిత, ప్రణీత, టీచర్లు వెంకటేశ్, భాస్కర్, క్రాంతికుమార్, అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు, ప్రదీప్‌కుమార్, సాయిప్రసాద్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో..

అమ్రాబాద్, జూన్ 21 : మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మదన్మోహన్ యోగా ప్రాముఖ్యతను వివరించారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి/కల్వకుర్తి రూరల్, జూన్ 21 : కల్వకుర్తి పట్టణంలోని మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో శుక్రవారం యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి, జూనియర్ సివిల్ జడ్జి కావ్యలతోపాటు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది యోగాసనాలు వేశారు. యోగాతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని న్యాయమూర్తులు పేర్కొన్నారు. యోగాను దైనందిక జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు. అలాగే కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రిలో సూపరింటెండెంట్ వైద్యుడు శివరాం మాట్లాడుతూ ప్రజలను రోగాల బరిన పడనివ్వకుండా సర్వరోగ నివారిణిగా యోగా పనిచేస్తుందని, ప్రతిఒక్కరూ నిత్యం యోగాసాధన చేయాలన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ దవాఖానలో వైద్యులు, వైద్య సిబ్బంది, రోగులు, మహిళలతో యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో యోగా టీచర్ సునంద పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల, జూన్ 21 : ప్రతి రోజూ యోగా చేయడంతో మనిషికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జీహెచ్ఎం బసీర్ అహ్మద్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు యోగాసనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బసీర్ అహ్మద్ మాట్లాడుతూ పరుగులు పెట్టకుండా, బరువులు ఎత్తకుండా చేసే యోగా ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, జూన్ 21 : మండలకేంద్రంలోని బాలుర ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మీనారాయణ యోగా గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. యోగా చేయడంతో ఎలాంటి రోగాలు దరిచేరవన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్, బాలమణి, శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బల్మూరు మండలంలో..

బల్మూరు, జూన్ 21 : మండలంలోని ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో యోగా దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగా చేశారు. ఈ సందర్భంగా యోగా చేయడం వల్ల కలిగే లాభాలను ఉపాధ్యాయులు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, జూన్ 21 : ప్రతినిత్యం యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని జెడ్పీ సీఈవో గోపాల్ నాయక్ అన్నారు. శుక్రవారం వడ్డెమాన్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కతలప్ప, ప్రధానోపాధ్యాయుడు సంజీవ్, పంచాయతీ కార్యదర్శి లింగారెడ్డితోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, జూన్ 21 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో యోగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పతంజలి యోగ జిల్లా అధ్యక్షుడు అర్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు యోగాపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దినచర్యలో యోగా భాగం కావాలి

నాగర్‌కర్నూల్, జూన్ 21 : యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని, రోజు యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటామని జిల్లా లీగల్ అథారిటీ కార్యదర్శి సబిత అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ జిల్లా కోర్టు ఆవరణలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సబిత మాట్లాడుతూ యోగాలో భాగమైన ధాన్యం, ఆసనాలు, ప్రాణాయామం వంటివి ఆచరించడం ద్వారా మానసిక ప్రశాంతతతోపాటు శారీరక ఆరోగ్యం కూడా లభిస్తుందన్నారు. కార్యక్రమంలో జడ్జి మౌనిక, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీనిధి, రెండో అదనపు జూనియర్ జడ్జి, యోగా గురువులు సుదర్శన్, యాదగిరి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

యోగాతో మానసికోల్లాసం..

అచ్చంపేట రూరల్, జూన్ 21 : యోగా శారీరక, మానసికోల్లాసాన్ని కలిగిస్తుందని ఎంపీడీవో బాలచందర్ సృజన్ అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని చెన్నారం గ్రామ పంచాయతీలో విద్యార్థులతో కలిసి యోగాసనాల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం గ్రామంలోని నర్సరీ పనులను పరిశీలించి ఉపాధి కూలీలకు సలహాలు, సూచనలు చేశారు.

కార్యక్రమంలో ఏపీవో పర్వ తాలు, పంచాయతీ కార్యదర్శి సుమలత, హెచ్ఎం శ్రీని వాసులు, ఫీల్డ్ అసిస్టెంట్ ఈద్సిస్ బేగం, గ్రామస్తులు, రవీం దర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

అచ్చంపేట టౌన్ : యోగాసనాలు వేస్తున్న ఆయా సంఘాల సభ్యులు

అమ్రాబాద్: యోగా చేస్తున్న విద్యార్థులు

లింగాల ఉన్నత పాఠశాలలో యోగ చేస్తున్న విద్యార్థులు

అర్హులైన ప్రతిఒక్కరికీ గృహజ్యోతి


జీరో కరెంట్ బిల్లు సేవా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్ఈ

బిజినేపల్లి, జూన్ 21 : అర్హులైన ప్రతిఒక్కరికీ గృహజ్యోతి అమలు చేసి జీరో కరెంట్ బిల్లులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఎస్ఈ లీలావతి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ గృహజ్యోతి పథకం కింద జీరో కరెంట్ బిల్లు రాని వారికి సేవా కేంద్రాన్ని ఏర్పా టు చేశా రు. శుక్రవారం సేవా కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులై ఉండి జీరో క రెంటు బిల్లు రాని వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సేవా కేంద్రంలో దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు. ఆమె వెంట విద్యుత్ శాఖ ఏఈ మహేశ్, శ్రీను, సైదులు ఉన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, జూన్ 21 : మండల కేం ద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్ర జాపాలనలో భాగంగా గృహజ్యోతి దరఖాస్తుల నమోదును టీజీఎస్పీడీసీఎల్ ఎస్ఈ లీలావతి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరికీ గృహజ్యోతిలో భాగంగా జీరో కరెంట్ బిల్లులు వస్తాయన్నారు. గ్రామాల్లో జీరో బిల్లులు రాని వారు ఎంపీడీవో కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు అందించాలన్నారు. ఏఈ సాయన్నగౌడ్ ఉన్నారు.

జీరో బిల్లుకు దరఖాస్తు చేసుకోవాలి

లింగాల, జూన్ 21 : విద్యుత్ బిల్లు జీరో రాని వినియోగదారులు దరఖాస్తు చేసుకోవాలని ఏఈ అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వినియోగదారుల నుంచి ఆయన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తులు చేసుకున్న వినియోగదారులకు జీరో బిల్లు రాకుంటే మళ్లీ చేసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోని వారికి మలి విడుతలో అవకాశం ఉంటుందన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆధార్‌కార్డు, విద్యుత్ మీటర్ నెంబరు, ప్రజాపాలన రసీదును జత చేసి సమర్పించాలని సూచించారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

కొల్లాపూర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

కొల్లాపూర్, జూన్ 21: కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లిలో చెంచు మహిళపై జరిగిన అమానవీయ ఘటనపై సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీవో కార్యాలయం చౌరస్తాలో నిరసన చేపట్టారు. చెంచు మహిళపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత మహిళ కుటుంబానికి రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా, 10 ఎకరాల భూమి, కుటుంబంలో ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. నిందితులపై వెంటనే చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అదేవిధంగా మొలచింతలపల్లి గ్రామానికి చెందిన చెంచు మహిళపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షుడు కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం కొల్లాపూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చెంచు మహిళను నిర్బంధించి దాడి చేసిన వారిని ఎందుకు అరెస్టు చేయలేదని ఆయన ప్రశ్నించారు. వెంటనే నిందితులందరిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పోలీసు యంత్రాంగం బాధిత మహిళ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి శివ వర్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారసింగ్, సీపీఎం కమిటీ సభ్యులు లలితమ్మ, ఎండీ సలీం, బాలకిరణ్, ముంతాజ్, నాయకులు సురేందర్, రాజు, రాముడు, అంజి నాయక్, బాలస్వామి, రమణ, చిరంజీవి తదితరులు ఉన్నారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, జూన్ 21 : ఆదివాసి మహిళను చిత్రహింసలకు గురిచేసిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్, కేవీపీఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతు మాట్లాడుతూ మొలచింతలపల్లి గ్రామంలో ఆదివాసి మహిళ ఈశ్వరమ్మ భూమిని కౌలుకు వేసుకొని ఆ మహిళనే ఇంట్లో నిర్బంధించి మానవ సమాజం సిగ్గుపడేలా చిత్రహింసలకు గురి చేసిన బండి వెంకటేశ్, శివుడు, సలేశ్వరంలపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఆదిలక్ష్మి, మహేశ్వరమ్మ, మహాలక్ష్మి, తిమ్మస్వామి, రాజు, చిల్లెమ్మ, శ్రీనివాసులు, సురేశ్ తదితరులు ఉన్నారు.

జయశంకర్ సార్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

నాగర్‌కర్నూల్‌టౌన్, జూన్ 21 : ఆచార్య జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని ఆల్ ఇండియా ప్రొఫెసర్ జయశంకర్ ట్రస్ట్ చైర్మన్ జయశంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ వద్ద అంబేడ్కర్ చౌరస్తాలో ఆచార్య జయశంకర్ 13వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త తొలిమలిదశ ఉద్యమకారుడు తొలి తరానికి ఊపిరి, మలితరానికి మార్గదర్శి జయశంకర్ సార్ అని కొనియాడారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా ప్రొఫెసర్ జయశంకర్ ట్రస్ట్ ఉపాధ్యక్షుడు అరవింద్‌చారి, సభ్యులు మహేశ్, మోహన్, బాలస్వామి, రాములు, బాబు, మల్లయ్య, బాల